రోధిస్తూ బాధగా ఉండగా ఏడుమాటలను కొందరు మాత్రమే పలికితే అందరూ కూర్చొని వాటిని ధ్యానించామని అనుకొని వెళ్ళిపోతున్నారు. ఆయన పలికిన మాటలను తిరిగి మనల్ని ఆ ఒక్కరోజే పలకమనలేదు కాని వాటి ప్రకారం ప్రతిరోజు చేయమని ముందే ఆజ్ఞాపించాడు. మనం వాటిని కేవలంక ఓ ఆచారంగా పలికి వెళ్ళిపోతున్నామే గాని వాటిలోని భావాన్ని గ్రహించి ఆచరించడంలేదు అని ఆలోచిస్తే ఎంత బాగుంటుందో చూడండి.

యేసు తన జీవితంలోని చివరి రోజు మాత్రమే భయంకరమైన మరియు శాపగ్రస్తమైన ఆ మ్రానును అనగా సిలువను మోసి దానిపై తన రక్తాన్నికార్చి ఆ మాటలు పలికినాడు. ఆ యేసును వెంబడించే మనం మోయాల్సింది ఎవరి సిలువనో తెలుసా? “ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని ప్రతి దినము తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడింపవలెను” **(లూకా9:23)**. యేసు తన కర్ర సిలువను ఒక్కరోజు మాత్రమే మోసాడు. మనలను మాత్రం ఆయన మోసిన సిలువను గాకుండా మన సిలువను మనం ప్రతిదినం మోస్తూ ఆయన పలికిన మాటల ప్రకారం చేయాలని చెప్పి వెళ్ళాడు. మన సిలువ వేరు ఆయన సిలువ వేరు అని గ్రహించండి. మనందరికి ఒక్కొక్కరికి ఒక్కో సిలువ ఉన్నది. మన సిలువను మోస్తూ లేక అందులో వ్రేలాడుతూ లేదా ప్రతిరోజు సిలువ వేయబడుతూ ఎంత కష్టమైనా మనల్ని హింసించిన వారిని క్షమించి, క్రీస్తు ప్రేమతో వారి కొరకు ప్రార్థించాలి.

మన పొరుగువారు కూడా ప్రభువును నమ్మి, వారు క్రీస్తు మార్గములో నడిచినట్లయితే వారితో నేడు మనం చనిపోయినా తప్పనిసరిగా నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉంటావని వారికి ధైర్యంగా చెప్పాలి. మన పొరుగువారికి సువార్తను ప్రకటించి దానికి కారణం అడిగిన ప్రతివారికి ప్రభువు చేసిన త్యాగాన్ని వివరిస్తూ నేడు మనం కలిసి మరణించినా పాతాళలోకంలోని నరకానికి కాకుండా “పరదైసు” లోనికి తప్పక వెళతాం అని మనల్ని ప్రతిరోజు చెప్పమని. లేదా పలకమని ఆరోజు ప్రభువు దొంగతో ఆ మాట చెప్పాడు. ఇప్పుడు చెప్పండి ఈ మాటను కేవలం మనుషులు కల్పించిన గుడ్‌ఫ్రైడే రోజు మాత్రమే పలుకుదామా? లేక ధ్యానిద్దామా? లేదా ప్రతిరోజు ధ్యానిద్దామా? ప్రతి సంవత్సరం గుడ్‌ఫ్రైడే జరిపి యేసును మరలా సిలువ వేసి చంపి మనం మాత్రం కేవలం ఆ ఏడు (7) మాటలు పలికి, ఏడుపు పాటలు పాడి ఆనందంగా ఇంటికివెళ్ళి పండగ చేసుకుందామా? మీరే ఆలోచించి నిర్ణయం తీసుకోండి. దేవుడు మనకు తోడైయుండి తన ఆత్మతో నడిపించును గాక... ఆమెన్...

మరిన్ని వివరాల కోసం బైబిల్‌పై మీకున్న అనుమానాలు, ప్రశ్నలకు సమాధానాల కోసం, ఉచిత బైబిల్ తర్ఫీదు కోసం, ఉచిత కరపత్రాలు, దేవుని జ్ఞానంతో వ్రాసిన పుస్తకాలు, మాట్లాడిన ఆడియో, వీడియో డి.వి.డి.లు, సిడిల కోసం ఈ క్రింది చిరునామాలలో మరియు ఫోన్ ద్వారానైనా ఎల్లవేళలా సంప్రదించండి.

**డా॥ బొంకూరి జాన్**, **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి హైదరాబాద్,**
**దేవాలయాలు దేవుణ్ణి ప్రార్థించే స్థలం**, HAL, రాఘవేంద్రకాలని,
IOC పెట్రోల్‌బంక్ వెనుక, సుచిత్ర జంక్షన్ దగ్గర, కుత్బుల్లాపూర్, హైదరాబాద్– 67,
ఫోన్ : 040–20000700, సెల్ : +91 9440142887,
**web: www.bibletechnology.net, ww.instituteofbibletechnology.com**
**E-mail : bibletechnology@gmail.com**
**J. Ravi Cell : 9440792192, 9676744233 / 9959372221**


Note : for free distribution in churches only
SSGraphics @ 9550015417



# నేడు నీవు నాతో కూడా ‘పరదైసు’లో ఉందువు

**క్రీస్తు** యేసునందు ప్రియులైన క్రైస్తవులకు, దేవుని పిల్లలైన క్రైస్తవేతరులకు ప్రభువైన క్రీస్తు నామంలో అందరూ నేటికీ పాటిస్తూ ఆనందిస్తున్న క్రీస్తు మరణదినపు శుభాభినందనాలు. ప్రతి సంవత్సరము ఈ శుభ శుక్రవారం పేరుతో మనం జరిపే ఆరాధనలో మాట్లాటబోయే ఏడు మాటలలో ప్రభువు సిలువలో పలికిన ఈ 2వ మాట చాలా ప్రాముఖ్యమైనది. సిలువలో వ్రేలాడుతున్న యేసును ఆయనకు ఇరువైపుల సిలువ వేయబడిన దొంగలిద్దరూ కొంతసేపు అందరిలాగే తిట్టారు (మత్తయి 27:44; మార్కు 15:32). వారు తిట్టినా యూదులు తిట్టినా, సైనికులు కొట్టినా ఏమీ అనకుండా ఉండి పైగా వారిని క్షమించమన్న యేసును చూచిన కుడివైపున ఉన్న ఒక దొంగకు వెంటనే జ్ఞానోదయమై ప్రభువును చూచి **“యేసూ, నీవు నీ రాజ్యము లోనికి వచ్చునపుడు నన్నుజ్ఞాపకము చేసుకో”** అని వేడుకొన్నాడు. అప్పుడు యేసు ఈ దొంగకు నా బోధ, నా రాజ్యము, నా ఆలోచన మరియు తండ్రి సంకల్పము అంతా అర్థం అయిందనే సంగతిని గ్రహించి, అతనిని క్షమించి అతనితో **“నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను”. (లూకా23:42–43)** ఈ మాటను మనకోసమే మనస్ఫూర్తిగా, పకడ్బందీగా పలికినాడని అర్థమవుచున్నది.

ప్రభువు పలికిన ఈ మాటలో చాలా గొప్ప సంగతి దాగి వున్నది. నాటి యూదులు మొదలుకొని నేటి క్రైస్తవులలో చాలామందికి అర్థం కాని అద్భుత సందేశం ఇందులో చెప్పబడి ఉంది. మనం ఈ మాటను సం॥రానికి ఒకసారి గుడ్‌ఫ్రైడే రోజు మాత్రమే పలికి వెళ్ళుచున్నాం. కాని దానిలోని గూఢార్థాన్ని ఏ మాత్రం గ్రహించ లేకపోతున్నాం. ప్రభువు పలికిన ఈ మాటలో పరదైసు (Paradise) అనే పదం ఉన్నది. పరలోకం వేరు, పరదైసు వేరు. చాలామందికి ఈ రెండింటి మధ్య వ్యత్యాసం తెలియదు. పరలోకం అనగా దేవుడున్న లోకం. పరదైసు కూడా





మనది కాని మరో పరాయిలోకంలో ఉన్నది ఆ లోకం పేరు పాతాళ లోకం అక్కడ అందరూ విశ్రాంతి అనగా నెమ్మది పొందే స్థలమే పరదైసు(స్వర్గం). అయితే క్రీస్తు సిలువలో తన ప్రాణాన్ని పెట్టి తాను ఆ రోజుననే పరలోకం వెళ్ళలేదు. ప్రస్తుతం విశ్వాసులు కూడా ఎవ్వరు చనిపోయినా వెంటనే పరలోకం వెళ్ళరు అనే నిజాన్ని ఇక్కడ చెప్పాడు. యేసు మరణించి తిరిగి లేచిన వెంటనే భూమి మీద తన రాజ్యాన్ని స్థాపించి దానిని 1000 ఏండ్లు అనగా దీర్ఘకాలం పరిపాలించి (కీర్తనలు 89:20-37) అటు తర్వాత ఆ రాజ్యాన్ని తీసుకెళ్ళి తండ్రికి అప్పగిస్తాడని అర్థం చేసుకొన్న దొంగవాడు అప్పటివరకు నన్ను జ్ఞాపకం చేసుకో అని అడిగినాడు. అన్ని సంవత్సరాలు నిన్ను భూమి మీద తన రాజ్యంలో (సంఘంలో) శరీరంలో బ్రతికి ఉంచడం వీలుకాదు గనుక, నేడే నాతోపాటు నిన్ను పరదైసుకు తీసుకెళ్ళి అక్కడ క్షేమంగా ఉంచుతానని దొంగతో వాగ్దానం చేశాడు యేసు ప్రభువు.

మన కంటే ముందుగా మరణించిన వారెవరు ఇప్పటి వరకు దేవుడున్న పరలోకం వెళ్ళలేదు **(అపో.కా. 2:34, 13:36,37; యోహాను 3:13)** ఆ ప్రకారము దేవుని ప్రియులైన దావీదే పరలోకం ఎక్కిపోక తన పితరులైన అబ్రహాము, ఇస్సాకు యాకోబులున్న ప్రదేశానికి వెళ్ళాడు అని తెలుస్తుంది. ఆ పితరులు కూడా పరలోకం పోలేదు **(ఆది.కా. 25:7,8, 35:28,29, 49:33)** అనగా పరలోకం నుండి యాత్రికులుగా భూమిమీదకొచ్చిన విశ్వాస వీరులైన నరులందరూ తిరిగి పరలోకం చేరాలంటే యేసుక్రీస్తు రెండవ రాకడ వరకు వేచి ఉండక తప్పదు **(హెబ్రీ పత్రిక 11:1-40)**. మరి అంతవరకు వీరందరు ఎక్కడ ఉన్నారు. లాజరు - ధనవంతుని గాధలోను ఇదే విషయాన్ని చెప్పాడు. లాజరుతో పాటు చనిపోయిన నీతిమంతులందరు అబ్రహాము రొమ్మున అనుకొని ఉన్నారని, విశ్వాసులకు తండ్రియైన అబ్రహాము కూడా పరదైసులోనే ఉన్నాడనియు, వారికి అదే లోకంలోని నరకంలో ఉన్నవారు (ధనవంతుడు) కూడా కనబడుచున్నారని కూడా చెప్పాడు **(లూకా 16:19-31)** ఇది కథకాదు, యధార్థగాధ.

మరి యేసు కూడా మరణించి ఎక్కడికి వెళ్ళాడు. అని బైబిల్ గ్రంథాన్ని పరిశీలించి పరిశోధించి చదివితే యేసు సిలువలో తండ్రి నీ చేతికి నా ఆత్మనప్పగించు చున్నానని చెప్పి భూమి యొక్క క్రింది భాగములలో ఉన్న తన పితరుల యొద్దకు పాతాళ లోకములోనికి దిగి వెళ్ళాడు **(ఎఫెసి4:9)**. అక్కడ మూడు రాత్రింబగళ్ళు గడిపి తిరిగి మూడవ దినాన లేచి అక్షయ శరీరాన్ని ధరించుకొని ముగ్ధలేనే మరియకు కనపడి పరలోకానికి ఆరోహణమై పోయాడు **(ఎఫెసి4:10; యోహాను20:17)**.

కొందరు బాప్తిస్మంను గూర్చి మాట్లాడుతూ ఎట్లా తీసుకొన్నా ఒకటే. అనగా చిలకరింపు కూడా సరియైనదే అంటూ లేదా తీసుకోకపోయినా ఒకటే ఎందుకంటే సిలువలోని దొంగ బాప్తీస్మం తీసుకోకుండానే రక్షణ పొంది ప్రభువుతోపాటు పరదైసుకు కొనిపోయాడుగదా అంటారు. యేసు బ్రతికి ఉన్నప్పుడు ధర్మశాస్త్రం అమలులో ఉంది గనుక ధర్మశాస్త్రం ప్రకారం సున్నతి మరియు ఆజ్ఞలు పాటిస్తే చాలు దేవుని సన్నిధి అయిన పరదైసుకెళతాడు. దొంగవాడు అదృష్టం ప్రకారం పోలేదు, గాని ధర్మశాస్త్రం ప్రకారం క్రియలు లేకుండా దేవుడెవనినైనా నీతిమంతునిగా తీర్చవచ్చు అనే వాగ్దానం ప్రకారం పరదైసుకెళ్ళాడు **(కీర్తన 32:1,2)**.

అయితే యేసుప్రభువు మరణించి సమాధి చేయబడి మూడవ దినాన లేపబడి 40 దినాలు శిష్యులకు అగుపడి పరలోకానికి ఆరోహణమైయ్యేటప్పుడు నమ్మిన వారందరికి బాప్తీస్మం అనే దానిని ఇవ్వాలని ఆజ్ఞాపించాడు. **(మార్కు16:16; మత్తయి 28:18)**. గనుక ప్రభువు మరణించి తిరిగి లేచిన తర్వాత కాలంలో జీవించిన వారందరు తప్పనిసరిగా బాప్తీస్మంను అడిగి తీసుకోవాలి.

ఎవరూ బలవంతంగానో, ఆశచూపో, భయపెట్టో, పెండ్లికోసమో ఇవ్వకూడదు మరియు తీసుకోకూడదు. యేసుతో పాటు ధర్మశాస్త్రం కొట్టి వేయబడని కాలంలోనే దొంగ మరణించాడు గనుక అతనికి బాప్తీస్మం అవసరంలేదు. బాప్తీస్మమిచ్చు యోహానుకు కూడా బాప్తీస్మం అవసరం లేదు.

పైన చెప్పబడిన వాక్య భాగములను బట్టి క్రీస్తు మరణించిన వెంటనే దొంగవానిని తీసుకొని పాతాళ లోకములోనికి వెళ్ళాడని అర్థమగుచున్నది. అయితే దొంగతో చెప్పిన మాట ప్రకారంగా ఆలోచిస్తే పరదైసు అనేది ఆ పాతాళ లోకంలో ఒక భాగమై యున్నది. అనగా దొంగతో కలిసి ఇశ్రాయేలీయుడు, యూదుడైన క్రీస్తు కూడా తన పితరుల యొద్దకు చేర్చబడినాడని వారిని కలుసుకొని మాట్లాడటానికి తన రెండవ రాకడను గూర్చి వారికి కూడా తెలియజేయడానికిని అంతవరకు వారితోపాటు దొంగ కూడా పరదైసులోని జీవ వృక్ష ఫలాలను అనుభవించాలని చెప్పాడు. ఇంతవరకు మనకు తెలిసిన మర్మం ఏమిటంటే క్రీస్తుతో పాటు, క్రీస్తునందున్న వారు ఎవరు మరణించినా ముందు పరదైసుకే వెళ్ళాలి తప్ప పరలోకం వెళ్ళడానికి వీలులేదు అని అర్థంఅగుచున్నది. **(2కొరంథీ12:1-4)**. ఇప్పటివరకు చనిపోయిన మన వారందరు పరలోకం చేరారని నమ్మి వారి ఆత్మకు శాంతికలుగాలని ప్రార్థించి పేపర్లలో ప్రకటనలు ఇస్తున్నాం. దయచేసి ఇకనుండి ఇది తప్పని అందరూ గ్రహించాలి. అందుకే మన ప్రభువు మన పరలోక ప్రయాణం గూర్చి వివరంగా తెలియజేయడానికే (అనగా మనం ముల్లోకాలు తిరుగాలనే) సిలువలో ఆనాడు ఈ మాటను పలికాడని గ్రహించాలి. మన కంటికి కనబడని అనేకమైన వాటిని ఈ లోకంలోనే నమ్ముతున్నాం కదా. అలాగే మనకు ఇప్పుడు కనబడకపోయినా పరలోకం - పాతాళలోకం కూడా ఉన్నాయని నమ్మి భయ-భక్తులతో బ్రతికితే వచ్చే నష్టమేమి లేదని గ్రహించండి.

పరలోకంలో ఒకప్పుడు దేవునిలో ఆత్మయై ఉన్న మనం ఆదాము ద్వారా ఈ లోకానికి వచ్చాం. పాపులమైన మన పాపానికి క్రీస్తు శరీరం ద్వారా సిలువలో క్షమాపణ అనుగ్రహించిన దేవుడు ఆ యేసు ద్వారానే పరదైసులో 1000 యేండ్లు అనగా దీర్ఘకాలం విశ్రాంతినిచ్చి తిరిగి క్రీస్తు రెండవ రాకడలో మనకన్నా ముందు చనిపోయిన వారితో కలిసి ఈ భూమిపైకొచ్చి అక్షయ శరీరాన్ని ధరించుకొని **(1థెస్స 4:13-18; 1కొరింథీ 15:35-58)** అందరం కలిసి ఏకంగా ఒకేసారి ఆ దివ్యలోకాన్ని చేరటానికి ఏర్పాటు చేసిన ఆ అద్భుతమైన సంగతి చెప్పడానికే ప్రభువు సిలువలో పలికిన మాటయే "నేడు నాతో కూడా పరదైసులో ఉందువు" మనమందరంకలిసి ఒకేసారి పరలోకం వెళ్ళాలంటే యేసు మరల ఈ లోకానికి రావాలి **(యోహాను14:1-6)** అని మరచిపోవద్దు. అయితే ఈసంగతి ఈ రోజు అనగా తంతుగా జరుపుతున్న శుభశుక్రవారంనాడు మనకెందుకు తెలియజేశాడు దేవుడు. ప్రతి సం॥ ఒక్కొక్కరం ఒక్కోమాట కేవలం వంతుకు పలికి, నేనెంత బాగా చెప్పానో చూడు అని మురిసిపోవడానికా? లేక ఇందులో ఇంకా ఏమైనా పరమార్థమున్నదా? అని ఒకసారి ఆలోచిద్దాం.

ప్రభువు సిలువలో పలికిన కేవలం ఈ ఏడు (7) మాటలే కాదు ఆయన ఆయన శరీరధారియైనప్పుడే కాదు, సిలువవేయబడిన తర్వాత చేసిన బోధలో కూడా పలికిన ప్రతి మాట చాలా విలువైనది. లేఖనాలలో ఆయన పలికిన మాటలను గూర్చి ముందే మనల్ని హెచ్చరించాడు. అదేదనగా "నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక ప్రభువా? ప్రభువా? అని నన్ను పిలుచుట ఎందుకు?"**(లూకా6:45)**. ప్రతి గుడ్‌ఫ్రైడే నాడు మనం యేసును మరలా సిలువ వేయుచు ప్రభువా నీవు మాకోసం చనిపోయావు నాయనా అని నెత్తినోరు కొట్టుకుంటూ